

జెడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

తాడికొండ: జెడ్పీ సీఈవో జ్యోతిబసు శనివారం తాడికొండలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట ఎంపీడీవో కె. సమతావాణి ఉన్నారు.



ఈవీఎం గోడౌన్ పరిశీలన

ఫిరంగిపురం: రేపూడిలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎంలను ఆర్డీవో కె.శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. తహసీల్దార్ జె.ప్రసాదరావు పాల్గొన్నారు.



అలరించిన తాళం భజన

నగరంపాలెం : స్థానిక బృందావన్‌గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని అన్నమయ్య కళావేదిక పై శనివారం తాళం భజన నిర్వహించారు.

చదువు కొనలేం!

గుంటూరు నగరంలోని అరండల్‌పేటకు చెందిన జగదీష్ ఓ ప్రైవేటు కంపెనీలో అకౌంటెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇద్దరు పిల్లలను ఓ ప్రైవేటు పాఠశాలలో చేర్పించాడు. ఒకటో తరగతిలో చేర్పించిన బాబుకు రూ.20వేల ఫీజుతో పాటు పుస్తకాల కోసం అదనంగా రూ.4 వేలు, రెండో తరగతిలో చేర్పించిన అమ్మాయికి రూ.22వేల ఫీజుతో పాటు పుస్తకాల కోసం రూ.5వేలు చెల్లించాలని చెప్పడంతో గుండె గుభిల్లుమంది. ప్రభుత్వ పాఠ్య పుస్తకాల వెల ఒక్కో విద్యార్థికి రూ.500లోపే కదా అని జగదీష్ అడిగితే వాటిని మార్కెట్లో కొనుక్కోవాలని, తాము సూచించిన వాటిని క్యాంపస్ లోనే కొనుగోలు చేయాలని పాఠశాల యాజమాన్యం సూచించింది. నెలకు రూ.15వేలు సంపాదిస్తున్న జగదీష్‌కు ఇద్దరు పిల్లలను కార్పొరేట్ పాఠశాలలో చదివించడం భారంగా మారింది. ఇది ఒక్క జగదీష్‌కే పరిమితమైన సమస్య కాదు.. పిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్న తల్లిదండ్రులు పడుతున్న సమస్యలకు ఇది ఒక ఉదాహరణ.

- ఏటా పెరుగుతున్న ఫీజులు
- నలిగిపోతున్న మధ్యతరగతి కుటుంబాలు
- పుస్తకాలు, యూనిఫాం కొనడానికి అప్పులు
- క్యాంపస్‌లలోనే యథేచ్ఛగా ప్రైవేటు పబ్లిషర్ల పుస్తక విక్రయాలు
- ప్రభుత్వ పాఠ్య పుస్తకాలనే బోధించాలనే నిబంధనకు తూట్లు
- ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను కొనుగోలు తప్పనిసరి చేసిన గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- ఆన్‌లైన్ విధానంతో విద్యాశాఖాధికారులతో పర్యవేక్షణ





ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచేందుకు వీల్లేదు

ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచేందుకు అవకాశం లేదు. గత విద్యాసంవత్సరంలో వసూలు చేసిన ఫీజులకు అదనంగా ఐదు శాతమే పెంచాలి. క్యాంపస్‌లలో ప్రైవేటు పబ్లిషర్ల పాఠ్య పుస్తకాలను విక్రయించేందుకు ప్రభుత్వ అనుమతి లేదు.

\- సీవీ రేణుక, జిల్లా విద్యాశాఖాధికారి

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల విద్యా వ్యాపారం జోరుగా సాగుతోంది. తల్లిదండ్రుల నుంచి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. గతేడాదితో పోల్చితే 20 శాతం నుంచి 30 శాతం మేరకు పెంచేశారు. ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతికి ఫీజు రూ.18 నుంచి 20 వేల మధ్యలో ఉండగా, కార్పొరేట్ స్కూల్లో అది రూ. 28 వేలుగా ఉంది. కార్పొరేట్ పాఠశాలలో 6వ తరగతికి రూ.35 వేలు, టెన్త్‌కు రూ.40వేలు వసూలు చేస్తున్నారు. ఏసీ క్యాంపస్ పాఠశాలల్లో ఒకటో తరగతికి రూ.60వేలు, టెన్త్‌కు రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు.

పబ్లిషర్లతో డీల్

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను పక్కన పెట్టేశాయి. ప్రైవేటు పబ్లిషర్లతో డీల్ కుదుర్చుకుని, ఎమ్మార్పీలకు ధరలకు పాఠ్య పుస్తకాలు, నోట్సులు విక్రయిస్తున్నాయి. వీటితో పాటు యూనిఫాం, బెల్టు, టై సహా అన్నీ వారి దగ్గరే తల్లిదండ్రులు కొనాలి. మరికొన్ని పాఠశాలలు మార్కెట్లోని వస్త్ర విక్రయ దుకాణదారులతో ఒప్పందం కుదుర్చుకుని, యూనిఫాంను ఫలానా దుకాణంలో కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్నాయి.

నాణ్యమైన విద్య..మిథ్య

ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ సంస్థ (ఎస్సీఈఆర్టీ) రూపొందించిన పాఠ్యాంశాల బోధన జరగాలి. అయితే, ఆయా పాఠశాలల యాజమాన్యాలు అనధికార పాఠ్య పుస్తకాలతో తరగతులను నిర్వహిస్తున్నాయి. గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాల ద్వారానే బోధించాలని ప్రభుత్వ నిబంధనలు స్పష్టం చేస్తున్నప్పటికీ, వాటిని గాలికొదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.

కూటమి ప్రభుత్వం తూట్లు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలనే ప్రైవేటు పాఠశాలల్లోనూ తప్పనిసరి చేస్తూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడించింది. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల హెచ్ఎం, ప్రిన్సిపాల్ లాగిన్ ద్వారా క్యాంపస్‌లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో పుస్తకాలకు ఆర్డర్ పెట్టాలి. పుస్తకాలను కొనుగోలు చేసే విధానాన్ని విద్యాశాఖాధికారులు పక్కాగా పర్యవేక్షించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఆన్‌లైన్ విధానానికి స్వస్తి పలకడంతో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలపై పర్యవేక్షణ లోపించింది. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 637 ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఉండగా, అధిక లాభాలను ఆర్జించిపెట్టే ప్రైవేటు పబ్లిషర్ల పుస్తకాలనే విక్రయిస్తున్నారు. ఎస్సీఈఆర్టీ అకడమిక్ కేలండర్‌కు విరుద్ధంగా సొంత సిలబస్ బోధించి, పరీక్షలు నిర్వహించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

జిల్లా అభివృద్ధి వేగవంతం

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు వెస్ట్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో జిల్లా అభివృద్ధి వేగం పుంజుకుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ఎస్ శంకరన్‌సమావేశ మందిరంలో శనివారం జిల్లా అభివృద్ధి, సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ ఆర్వోబీ, ఆర్‌యూబీల నిర్మాణంలో అధికారులు సంబంధిత శాఖలను సమన్వయపరుచుకుంటూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం పెండింగ్‌తో పాటు, టెండర్ పరిధిలో ఉన్న అన్ని ప్రాజెక్టులపై అధికారులు తనకు ఎప్పటికప్పుడు రిపోర్టులు అందించాలని ఆదేశించారు. గోరంట్లకు తాగునీరు ఇవ్వాలని, అమృత్-1 పథకంలో భాగంగా ప్రతి ఇంటికీ నీరిచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. దీంతో జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ అమృత్-2 పథకం పూర్తయితేనే పూర్తి స్థాయిలో నీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే గళ్లా మాధవి, డీఆర్వో షేక్ ఖాజావలి పాల్గొన్నారు.

పెమ్మసాని వారించినా వాగ్వాదం

సమావేశంలో ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.పార్వతీశంతో వాగ్వాదానికి దిగారు. కాజ టోల్ గేటు వద్ద వీఐపీకి సంబంధించి ప్రత్యేక లైను లేదని శాసనసభ్యులు ప్రశ్నించారు. వీఐపీ లైను ఏర్పాటు చేశామని, తాను కూడా అక్కడి నుంచే వస్తున్నానని పేర్కొన్నారు. దీంతో దాదాపు 15 నిమిషాలు వీరి మధ్య వాగ్వాదం జరిగింది.

రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి పథకాల ఫిల్టరేషన్ ప్లాంట్లను శుభ్రపరచాలని కోరారు. పీఎం సూర్యఘర్ పథకం యూనిట్ల ఏర్పాటుకు పీపీపీ పద్ధతిలో చర్యలు తీసుకోవాలని సూచించారు.

న్యూస్‌రీల్

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో షబీనా ప్రతిభ



మంగళగిరి టౌన్ : జాతీయ స్థాయిలో ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం దావన్‌గిరిలో జరుగుతున్న జూనియర్ నేషనల్ ఎక్యూప్డ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారిణి ప్రతిభ చాటినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విజయభాస్కరరావు, షేక్ సందాని శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తరపున గుంటూరు జిల్లా తెనాలికి చెందిన షేక్ షబీనా 84 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. స్క్వాట్ 202.5 కిలోలు, బెంచ్ ప్రెస్ 97.5 కిలోలు, డెడ్ లిఫ్ట్ 182.5 కిలోలు, ఓవరాల్ 482.5 కిలోల విభాగాల్లో కాంస్య పతకాలు సాధించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగుల సస్పెన్షన్‌పై విచారణ



నాదెండ్ల: గణపవరం గ్రామీణ పశువైద్యశాల వైద్యాధికారి సాంబశివారెడ్డి, వెటర్నటీ లైవ్ స్టాక్ సిబ్బంది పవన్‌కుమార్ ఇటీవల సస్పెండ్‌కు గురైన సంగతి తెలిసిందే. ఈ విషయమై పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు శనివారం విచారణ చేపట్టారు. ఈ నెల 19న 3.30 గంటల సమయంలో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సి. రాజశేఖర్ గణపవరం పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో వైద్యాధికారి సాంబశివారెడ్డి, సిబ్బంది పవన్‌కుమార్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సస్పెండ్ చేశారు. దీనిపై శనివారం డైరెక్టర్ దామోదర్‌నాయుడు రికార్డులు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. స్థానిక పశుపోషకులను విచారించారు. వైద్యాధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏ సమస్య వచ్చినా స్థానికంగా ఇళ్లకు వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారని వివరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



నరసరావుపేట రూరల్: ఇస్సపాలెంలోని మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులకు మేదరమెట్ల అంజమ్మ, మస్తాన్‌రావు విద్యాసంస్థల చైర్మన్ ఎంవీ శేషగిరిరావు, అనంతలక్ష్మి దంపతులు విరాళంగా రూ.3 లక్షలు అందజేశారు. ఆలయ కార్యాలయంలో ఈవో నలబోతు మాధవిదేవిని కలిసి విరాళం చెక్‌ను దాతలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నందూరి కాశీకృష్ణ పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాఢ సారె



నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : గుంటూరు ఎస్‌వీఎన్ కాలనీ లోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి వారి దేవస్థాన భక్త బృందం శనివారం అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు. కోలాట ప్రదర్శన చేస్తూ ఆలయానికి చేరుకుని సారె సమర్పించారు.

భారీగా ఉద్యాన సహాయకుల బదిలీలు

నరసరావుపేట: ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఐదేళ్ల నుంచి పని చేస్తున్న గ్రామ ఉద్యాన సహాయకులకు శనివారం పట్టణంలోని మున్సిపల్ అతిథి గృహంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. గుంటూరు ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రవీంద్ర బాబు, పల్నాడు, బాపట్ల జిల్లాల ఉద్యానశాఖ అధికార్లు ఐ.వెంకటరావు, ఎస్ఎంఏ కరీం ఆధ్వర్యంలో 162మందిని బదిలీ చేశారు. కార్యక్రమంలో మూడు జిల్లాల ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

సాగర్ నీటి మట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 514.20 అడుగుల వద్ద ఉంది. ఇది 138.9118 టీఎంసీలకు సమానం.

సచివాలయ ఉద్యోగుల్లో 'ట్రాన్స్‌ఫియర్'

- ఖాళీలు చూపించకుండా బదిలీలు ప్రక్రియ చేపట్టిన అధికారులు
- ఆప్షన్ ఫాం ఇచ్చి వెళ్లిపోవాలని సూచన
- 30న సచివాలయం ఎలాట్‌మెంటు
- అధికారుల తీరుపై సచివాలయ ఉద్యోగుల మండిపాటు

నెహ్రూనగర్: సచివాలయ ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్‌లో అధికారులు పారదర్శకతకు పాతర వేశారు. అసలు ఖాళీలు చూపించకుండానే నిర్వహించడంపై ఉద్యోగులు మండిపడుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని యూఎల్‌బీస్(అర్బన్ లోకల్ బాడీస్) అయిన గుంటూరు నగరపాలక సంస్థ, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తెనాలి, నరసరావుపేట, బాపట్ల, పొన్నూరు, రేపల్లే, సత్తెనపల్లి, వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్ల, దాచేపల్లి, చిలకలూరిపేట, గురజాల మున్సిపాలిటీల్లో పరిధిలోని వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి బదిలీల కౌన్సెలింగ్ గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన శనివారం మందిరంలో జరిగింది. ఇందులో వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు ఉన్నారు.

పారదర్శకతకు పాతర

మామూలుగా ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియ ఖాళీలను బట్టి నడుస్తుంది. ముందుగా దివ్యాంగులకు, విజువల్లీ చాలెంజెడ్, క్యాన్సర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి ఆపరేషన్లు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఆ తర్వాత సీనియార్టీ, ర్యాంక్‌ని బట్టి ఉంటుంది. అయితే, అధికారులు ఇవేమి పాటించలేదు. సచివాలయ వివరాలను మూడు ఆప్షన్స్‌గా చూపించి, ఫారం ఫిల్ చేసి ఇచ్చేసి వెళ్లిపోండంటూ చెప్పడంతో ఉద్యోగులు విస్తుపోయారు. ఈ నెల 30వ తేదీలోగా అలాట్ అయిన సచివాలయానికి సంబంధించిన పోస్టింగ్ కేటాయిస్తామని చెప్పడంతో ఖంగుతిన్నారు. అసలు తాము ఇచ్చిన ఆప్షన్స్ ఫాం అయిన ఉంటుందా ? లేక చెత్త బుట్టలో వేస్తారో ! అని ఒకింత అనుమానం వ్యక్తం చేశారు.

వార్డు టూ వార్డు ట్రాన్స్‌ఫర్లపై మండిపాటు

వార్డు టూ వార్డు సచివాలయానికి మాత్రమే ట్రాన్స్‌ఫర్ అయ్యే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంపై సచివాలయ ఉద్యోగులు మండిపడుతున్నారు. ఐదేళ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి



కౌన్సెలింగ్ విధి విధానాలను వివరిస్తున్న అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు



సచివాలయ ఉద్యోగుల నుంచి ఆప్షన్ ఫాం తీసుకుంటున్న ఉద్యోగులు

తప్పనిసరిగా యూఎల్‌బీ టూ యూఎల్‌బీ(అర్బన్ లోకల్ బాడీ)కు ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం కల్పించి ఉంటే బాగుండేదని కొంత మంది మహిళా సచివాలయ ఉద్యోగులు పేర్కొన్నారు. వార్డు టూ వార్డు పెట్టుకోవడం ద్వారా ఇంకా దాన్ని ట్రాన్స్‌ఫర్లు అనడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

ఎమ్మెల్యేల లెటర్లకే ప్రాధాన్యత ?

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వార్డు సచివాలయాల్లో ఉద్యోగాలకు సంబంధించి రిక్రూట్‌మెంట్ గత ప్రభుత్వ హయాంలో రెండు సార్లు జరిగింది. ఇందులో ఉమ్మడి గుంటూరు జిల్లాకు 11,082(అర్బన్, రూరల్‌లకు కలిపి) మంది సెక్రటరీలు ఎంపికయ్యారు. వీరిలో మొదటి బ్యాచ్‌కు పోస్టింగ్స్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి. అయితే, పలువురు ఒకే సచివాలయానికి ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేల దగ్గర నుంచి సిఫార్సుల లెటర్లు తీసుకు రావడంతో గందరగోళం నెలకొంది. ఎమ్మెల్యేలు ఇచ్చిన లెటర్లే ఆధారంగా బదిలీలు జరిగే అవకాశం ఉందంటూ కొంత మంది సీనియర్ సచివాలయ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందించి బదిలీల ప్రక్రియ నిర్వహిస్తారో ఈ నెలాఖరు వరకు వేచి చూడాల్సిందేనని సచివాలయ ఉద్యోగులు మిన్నకుండిపోయారు.

అయితానగర్‌ను భయపెట్టేందుకే దాడి



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి



హాజరైన దళిత, ప్రజా సంఘాల నేతలు

- మానవ హక్కుల పరిరక్షణ సదస్సులో వక్తలు
- పోలీసుల తీరు, సమర్థిస్తున్న పాలకుల వైఖరిపై ఆగ్రహం
- తీవ్రంగా ఖండించిన రాజకీయ పార్టీలు, దళిత, ప్రజా సంఘాల రాష్ట్ర నేతలు

తెనాలి: పాలకులు పోలీస్ యంత్రాంగాన్ని గుప్పిట పెట్టుకుని ఎప్పుడు.. ఎవరిని వేధించాలని చూస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ దృక్పథాన్ని, సంస్కృతిని తీసుకురావాలని, ప్రశ్నించే తత్వానికి ఈ సదస్సు వేదిక కావాలని శనివారం రాత్రి తెనాలిలో జరిగిన మానవ హక్కుల పరిరక్షణ సదస్సులో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. దళిత చైతన్యానికి, ఉద్యమాలకు గుండెకాయ వంటి అయితానగర్‌ను భయభ్రాంతులను చేసేందుకు యువకులపై బహిరంగ దాడి చేశారని ఆరోపించారు. పోలీసుల తీరునూ, వారిని సమర్థిస్తున్న పాలకుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. న్యాయం జరిగే వరకు పోరాడాల్సిందేనని స్పష్టం చేశారు. తెనాలిలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై బహిరంగంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసుల అరాచకాన్ని, మానవ హక్కుల ఉల్లంఘనను నిలదీస్తూ తెనాలి అయితానగర్‌లోని కమ్యూనిటీ హాలులో జరిగిన సదస్సుకు సమన్వయకర్త పిల్లి విద్యాసాగర్ అధ్యక్షత వహించారు. రాజకీయ పార్టీలు, వివిధ దళిత, ప్రజాసంఘాలు మొత్తం 24 పైగా నిర్వాహక కమిటీగా జరిపిన సదస్సులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసులే కేసు పెట్టి, తీర్పులిచ్చి, శిక్షలు వేసేస్తుండటం దారుణమని పేర్కొన్నారు. తెనాలి పోలీసుల మానవ హక్కుల ఉల్లంఘనను సీపీఎం ఖండిస్తోందని తెలిపారు. మానవ హక్కులను కాపాడుకోవడమే మనముందున్న సమస్యగా స్పష్టం చేశారు.

- సీపీఐ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ తెనాలి పోలీసుల దారుణంపై ప్రజాప్రతినిధులు, చివరికి హోం మంత్రి సహా సిగ్గుపడకపోగా సమర్థిస్తారా? అంటూ నిలదీశారు.
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బహిరంగంగా శిక్షించమని ఏ చట్టం చెబుతోందని అన్నారు.
- ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ తెనాలిలో దళిత, మైనారిటీ యువకులపై కానిస్టేబుల్ చేసిన ఫిర్యాదు, వాస్తవంగా పెట్టీ కేసు మాత్రమేనని తెలిపారు. దీనిపై పలు సెక్షన్లతో కేసులు పెట్టటం ఏమిటని ప్రశ్నించారు.
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ అయితానగర్‌లో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుతోనే కుట్ర మొదలైందని చెబుతూ అందుకే సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషనులో స్థానిక ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ పేరును చేర్చినట్టు తెలిపారు.
- ఏపీ ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళితులు ఐకమత్యంగా పోరాటం చేసి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.
- విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దయాసాగర్ మాట్లాడుతూ తెనాలి పోలీసుల చర్య కచ్చితంగా మానవ హక్కుల ఉల్లంఘనేనని చెప్పారు.
- వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జే విద్యా సాగర్ మాట్లాడుతూ పోలీసుల దాడివెనుక పోరాట స్ఫూర్తి కలిగిన అయితానగర్‌ను భయభ్రాంతులను చేయాలనే పాలకుల కుట్ర ఉందని తెలిపారు.
- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిశోర్ మాట్లాడుతూ ఇంత ఆందోళన జరిగినా కనీసం పోలీసులపై చర్య తీసుకోలేదంటే దళితులపై ప్రభుత్వ చులకనభావమేనని పేర్కొన్నారు.
- సభాధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఈ కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాలను బహిర్గతం చేస్తామని వెల్లడించారు.

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ నేత జి.శాంతకుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త ఉమామహేశ్వరరావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వై.నేతాజీ, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, మహిళా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకురాలు సుంకర పద్మశ్రీ , కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, మాల ఉద్యోగుల సంఘం నేత కిశోర్‌బాబు, కులనిర్మూలన సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, ఇండియన్ లీగల్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్ నేత మణి, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకా చంద్రశేఖర్, భగత్‌సింగ్, వేముల మురళి, నీలాంబరం, ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్రం, ఆర్‌పీఐ పార్టీ అంబేడ్కరైట్ రాష్ట్ర అధ్యక్షుడు పి.రవిప్రసాద్, తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్ మాట్లాడారు. దళిత బహుజన ఫ్రంట్ కొరివి వినయ్‌కుమార్ స్వాగతం పలికారు.

పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం

రక్షించిన నిమ్మకాయల యార్డు ముఠా కార్మికులు

ఏలూరు టౌన్: ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ సమీపంలో ఒక మహిళ తన ముగ్గురు చిన్నారులతో తమ్మిలేరులో దిగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. వెంటనే నిమ్మకాయల యార్డు ముఠా కార్మికులు స్పందించి రక్షించారు. రైల్వే ఎస్ఐ సైమన్ తెలిపిన వివరాల ప్రకారం.. తెనాలి చెంచుపేట, డొంకరోడ్డు ప్రాంతానికి చెందిన పందల లక్ష్మి, జాన్‌పాల్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. భార్యాభర్తలు శుక్రవారం రాత్రి గొడవపడ్డారు. భర్తతో వివాదం నేపథ్యంలో పిల్లలను తీసుకుని శనివారం మధ్యాహ్నం జన్మభూమి రైలు ఎక్కిన లక్ష్మి ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో దిగింది. బయటకు వచ్చి తమ్మిలేరు వాగులో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. సమీపం నుంచి గమనిస్తున్న కార్మికులు వెంటనే స్పందించి రక్షించి ఏలూరు జీజీహెచ్‌కు తరలించారు. పిల్లలు ఆరోగ్యంగానే ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ లోగా భర్త జాన్‌పాల్, మహిళ అన్న ఇద్దరూ ఏలూరు చేరుకున్నారు. ఏలూరు రైల్వే పోలీసులు జీజీహెచ్‌కు చేరుకుని లక్ష్మి, ఆమె ఇద్దరు చిన్నారులను భర్త జాన్‌పాల్‌కు అప్పగించారు.



భార్య, పిల్లలను భర్తకు అప్పగించిన ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్

'చలపతి'లో చదరంగం పోటీలు ప్రారంభం



పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

ప్రత్తిపాడు: గుంటూరు రూరల్ మండలం లాంలోని చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో శనివారం ఆల్ ఇండియా అండర్-19 చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. శ్రీ ఆనంద్ చెస్ వింగ్స్ సహకారంతో రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు.

పోటీలను చలపతి కళాశాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు, శ్రీ ఆనంద్ చెస్ వింగ్స్ డైరెక్టర్ ఎం. గోపీనాథ్ ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనేందుకు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిసా రాష్ట్రాలకు చెందిన 220 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. తొలి రోజు ఆయా రాష్ట్రాల క్రీడాకారులు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఉత్సాహంగా చదరంగం ఆడారు. మొదటి రోజు విజేతలుగా నిలిచిన వారికి చలపతి విద్యా సంస్థల చైర్మన్ వై.వి. ఆంజనేయులు, ప్రిన్సిపాల్ ఎన్. రామారావు, గోపీనాథ్ నగదు బహుమతులు, షీల్డ్‌లు అందించి, అభినందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో చెస్ టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు రూ.1.20 లక్షల వరకు నగదు బహుమతులు అందించనున్నట్లు ఆయన చెప్పారు.



అభినవ వ్యాసుడు మల్లాది చంద్రశేఖరశాస్త్రి



సభలో మాట్లాడుతున్న ప్రవచనకర్త నోరి నారాయణ మూర్తి

ప్రవచనకర్త నోరి నారాయణమూర్తి

అమరావతి: ప్రపంచానికి పురాణాలను అందించింది వేదవ్యాస భగవానుడైతే వాటిని సామాన్యుడికి సైతం అర్థమయ్యే రీతిలో ప్రవచించిన అభినవ వ్యాసుడు పురాణ ప్రవచన సార్వభౌముడు, కీర్తిశేషులు మల్లాది చంద్రశేఖరశాస్త్రి అని ప్రముఖ ప్రవచనకర్త నోరి నారాయణమూర్తి అన్నారు. శనివారం రాత్రి స్థానిక యోగాశ్రమంలో మల్లాది చంద్రశేఖరశాస్త్రి శత జయంతి వర్ష సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభకు మల్లాది రామనాథశర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నోరి నారాయణమూర్తి మాట్లాడుతూ దేశ, విదేశాలలో పురాణప్రవచనం అనగానే ప్రతి ఒక్కరికీ ముందుగా గుర్తుకు వచ్చేది అభినవ వ్యాస బిరుదాంకితులు మల్లాది చంద్రశేఖరశాస్త్రి మాత్రమేనన్నారు. ఆయన స్వరంలోని మాధుర్యం, రామాయణ, భారత, భాగవతాలపై ఆయనకున్న పట్టువల్ల పురాణ ప్రవచన ప్రముఖుల్లో ప్రథములుగా గుర్తించబడ్డారన్నారు. నాటి కిరోసిన్ దీపాల వెలుగులో పురాణం చెప్పేరోజుల నుంచి నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మితమైన ఆడిటోరియంలో చెప్పే వరకు సమారు 70 సంవత్సరాల మల్లాదివారి సుదీర్ఘ ప్రవచన ప్రయాణం సాగిందని తెలిపారు.

- శనగవరపు రామ్మోహనశర్మ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శైవక్షేత్రమైన అమరారామంలో జన్మించిన మల్లాది చంద్రశేఖర శాస్త్రి అమరావతి ఆణిముత్యమన్నారు.
- మాచిరాజు వేణుగోపాల్ మాట్లాడుతూ అమరావతిలోనే చంద్రశేఖరశాస్త్రి బాల్య విద్యాభ్యాసం గడవడంతోపాటు, తొలిరోజుల పురాణ ప్రవచనం ఇక్కడే చేసి, ప్రపంచ వ్యాప్తంగా అమరావతికి మరోసారి వన్నె తెచ్చారని కొనియాడారు.
- ప్రముఖ ప్రవచనకర్త పుల్లాభట్ల వేంకటేశ్వర్లు మాట్లాడుతూ భగవంతుని అనుగ్రహంతో శృంగేరి శారదాపీఠం, తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన పండితుడిగా పురాణాలను సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో భక్తి భావతత్పరతను ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనీయుడు చంద్రశేఖరశాస్త్రి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రవచనం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది చంద్రశేఖరశాస్త్రి అనటంలో అతిశయోక్తి లేదన్నారు. విశ్రాంత న్యాయమూర్తి మందాడి చలపతిరావు, మల్లాది రామచంద్రశర్మ, అఖిల భారత బ్రాహ్మణ మహాసంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కౌశిక ప్రసాద్ మాట్లాడారు. ఈ సభకు అమరావతి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబును రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి శనివారం అభినందించారు. సిద్ధార్థ నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు తాడిబోయిన వేణుగోపాల్, పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అవినాష్ ఉన్నారు. - పట్నంబజారు (గుంటూరు ఈస్ట్)

నిమ్మకాయల ధరలు



తెనాలి: స్థానికమార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ఠ ధర రూ.1400, గరిష్ఠ ధర రూ.2000, మోడల్ ధర రూ.1700 వరకు పలికింది.

కల్తీ విత్తన, ఎరువుల కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి డిమాండ్

లక్ష్మీపురం: రాష్ట్రంలో యథేచ్ఛగా కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్న కంపెనీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి డిమాండ్ చేశారు. గుంటూరులోని ఏపీకేఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక గుర్తింపులేని కంపెనీలు కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువులను విక్రయిస్తున్నాయని తెలిపారు. ఈ కారణంగా రాష్ట్ర రైతులకు భారీగా నష్టాలు వాటిల్లుతున్నాయని పేర్కొన్నారు. ప్రధానంగా రైతులు కూడా గుర్తింపు పొందిన కంపెనీల నుంచి మాత్రమే విత్తనాలు కొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంజుల విఠల్, రెడ్డి పి.వి. జగన్నాథం, రైతు రామకష్టారెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యం

జిల్లా అదనపు స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రసన్నకుమార్



విద్యార్థుల ఇంటర్వ్యూలను పరిశీలిస్తున్న ప్రసన్నకుమార్, చిన వెంకటేశ్వర్లు

తెనాలి అర్బన్: విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పని చేస్తుందని జిల్లా అదనపు స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వీసీహెచ్. ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చినరావూరులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతున్న కోర్సుల్లో నైపుణ్యాన్ని పెంచుకుని, ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే వాటిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రావి చిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేళాలో 12 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. మేళాలో 279మంది రిజిస్టర్ చేయించుకున్నారని, వారిలో 112 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కె.శ్యామ్‌సుందర్, ట్రైనింగ్ ఆఫీసర్ ఎం.రామారావు, కె.కమలకుమారి, జేఏఏ ఎ.శ్రీదేవి, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి పి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం

ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు



కార్మికులతో ఉమామహేశ్వరరావు

తాడేపల్లి రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని ముత్యాలనగర్‌లో శనివారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కార్మికులకు జీతాలు పెరగక, పెరిగిన ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం 18,500 రూపాయలు జీతం ఇవ్వాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. జూలై 1న అన్ని పట్టణాలలో మున్సిపల్ కార్మికులతో కళ్లకు గంతలు కట్టి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. జూలై 4న ధర్నా చౌక్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులతో పెద్దఎత్తున ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తాడేపల్లి పట్టణ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

నాందేడ్- తిరుపతికి ప్రత్యేక రైళ్లు

లక్ష్మీపురం: ప్రయాణికుల సౌకర్యార్థం నాందేడ్, తిరుపతికి ప్రత్యేక రైళ్లు కేటాయించినట్లు గుంటూరు డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాందేడ్-తిరుపతి ప్రత్యేక రైలు (07189) జూలై 4 నుంచి 25వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నడుస్తుందని పేర్కొన్నారు. తిరుపతి-నాందేడ్ (07190) రైలు జూలై 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం ఉంటుందన్నారు. నాందేడ్ -తిరుపతి (07015) జులై 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం, తిరుపతి - నాందేడ్ (07016) ప్రతి ఆదివారం జులై 6 నుంచి జులై 27వ తేదీ వరకు నడుస్తామని తెలియజేశారు.

డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

చిలకలూరిపేట టౌన్: డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నగరానికి చెందిన చల్లా గోపి, షేక్ షారూక్ 25 గ్రాముల డ్రగ్స్‌తో శుక్రవారం మండల పరిధిలో ఓ రెస్టారెంట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్నారన్న సమాచారంతో అర్బన్ ఎస్ఐ చెన్నకేశవులు ఇద్దరినీ తనిఖీ చేసి రూరల్ పోలీసులకు అప్పగించారు. శనివారం రూరల్ సీఐ సుబ్బనాయుడు డ్రగ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా (బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda)
పి. నైనవరం బ్రాంచ్, పి. నైనవరం, కృష్ణాజిల్లా

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, పి. నైనవరం బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి సెక్షన్ 13(12)కు [illegible] రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: 1) M/s S S నాయుడు టెక్స్, ప్రొప్రైటర్: [illegible] శ్రీమతి [illegible] లక్ష్మి, 5-6/4-17A సిండికేట్ బ్యాంక్ కాలనీ, విద్యాధరపురం, కొలేరా హాస్పిటల్ దగ్గర, నార్త్-31, విజయవాడ రూరల్-520001, 2. శ్రీమతి [illegible] లక్ష్మి, ప్రొ॥ M/s S S నాయుడు టెక్స్, 5-6/4-17A, సిండికేట్ బ్యాంక్ కాలనీ, విద్యాధరపురం, కొలేరా హాస్పిటల్ దగ్గర, నార్త్-31, విజయవాడ రూరల్-520001. హామీదారులు: 1. లేటు శ్రీ యడవల్లి వెంకటేశ్వర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న తన చట్టపరమైన వారసులు: 1) యడవల్లి వెంకటేశ్వరమ్మ, భర్త: లేటు శ్రీ యడవల్లి వెంకటేశ్వర్లు, R/o D.No.1-123/2, మెయిన్ రోడ్డు, జగ్గడిగుంటపాలెం, గుంటూరు జిల్లా, ఎ.పి.-522201. 2) శ్రీ యడవల్లి శ్రీనివాసరావు, తండ్రి: లేటు శ్రీ యడవల్లి వెంకటేశ్వర్లు, R/o D.No. 1-123/2, మెయిన్ రోడ్డు, జగ్గడిగుంటపాలెం, గుంటూరు జిల్లా, ఎ.పి. -522201. 3) శ్రీ యడవల్లి మహేష్, తండ్రి: లేటు యడవల్లి వెంకటేశ్వర్లు, మెయిన్ రోడ్డు, జగ్గడిగుంటపాలెం, గుంటూరు జిల్లా, ఎ.పి. -522201. 4) శ్రీమతి ఎస్. లక్ష్మి, తండ్రి: లేటు శ్రీ యడవల్లి వెంకటేశ్వర్లు, R/o D.No. 1-123/2, మెయిన్ రోడ్డు, జగ్గడిగుంటపాలెం, గుంటూరు జిల్లా, ఎ.పి. -522201. 2. శ్రీ [illegible] నరసింహా రావు, 5-6/4-17A, KL రావు నగర్, కొలేరా హాస్పిటల్ ఎదురుగా, విద్యాధరపురం, విజయవాడ అర్బన్, కృష్ణా జిల్లా, ఎ.పి. -520001. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.35,00,068.65 పై (అక్షరాల ముప్పై ఐదు లక్షల అరవై ఎనిమిది రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + తేది: 10-03-2025 నుండి ఇంకా విధించని వడ్డీ, ఛార్జీలు, ఇతర ఖర్చులు, మొదలగునవి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. 21-02-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించటంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది.25-06-2025న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.35,00,068.65 పై (అక్షరాల ముప్పై ఐదు లక్షల అరవై ఎనిమిది రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + తేది: 10-02-2025 నుండి ఇంకా విధించని వడ్డీ, ఛార్జీలు, ఇతర ఖర్చులు, మొదలగునవి బ్యాంక్ ఆఫ్ బరోడా, పి. నైనవరం బ్రాంచ్ వారి యొక్క ఛార్జీకి లోబడి ఉండవలెనని [illegible].

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ చట్టపరమైన వారసులు, తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్-1: గుంటూరు జిల్లా, తెనాలి ఏరియా, జగ్గడిగుంటపాలెం గ్రామం మరియు పంచాయితీ, చినరావూరు గ్రామం (పోస్టు), డోరునెం. 1-104, డి.నెం. 97/1 నందు విస్తీర్ణం 605.00 చ॥గ॥ లేదా ఎ. 0.12 1/2 సెంట్లలో గల శ్రీ యడవల్లి వెంకటేశ్వరరావు, తండ్రి వంద్రం గౌడ్ గారికి చెందిన ఆస్తి (టిన్ను షెడ్‌తో కలిపి). హద్దులు: తూర్పు: [illegible] వెంకటేశ్వర్లు గారికి చెందిన స్థలము-[illegible] అ॥, దక్షిణం: [illegible] మరియు [illegible] ఆస్తి - 151.08 అ॥, పడమర: రోడ్డు-36.00 అ॥, ఉత్తరం: [illegible] ఆస్తి-150.06 అ॥.

పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 605.00 చదరపు గజాలు లేదా ఎకరం 0.12 1/2 సెంట్లు అన్ని అస్తి ఈజ్‌మెంటరీ హక్కులతో.

ఐటమ్-2: గుంటూరు జిల్లా, తెనాలి ఏరియా, జగ్గడిగుంటపాలెం గ్రామం మరియు పంచాయితీ, చినరావూరు గ్రామం (పోస్టు), నందు డోరు నెం. 1-123/2, డివార్డ్‌మెంట్ నెం. 100/2లో 161.7 చ॥గ॥లలో ఆర్.సి.సి. రూఫ్డ్ నివాస బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నందు ఎ.సి.సి. షీట్ షెడ్‌తో రూఫ్డ్ ఆర్.సి.సి. నివాస భవనం శ్రీ యడవల్లి వెంకటేశ్వరరావు, తండ్రి వంద్రం గౌడ్ గారికి చెందినది. హద్దులు: తూర్పు: [illegible] 47-9 అ॥, దక్షిణం: [illegible]-30.00 అ॥, పడమర: [illegible] గారి ఆస్తి -47.9 అ॥, ఉత్తరం: రోడ్డు 31.00అ॥.

పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 161.7 చదరపు గజాలు లేదా 135.20 చదరపు మీటర్ల ఇంటి స్థలం, అలాగే అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో ఆర్.సి.సి. రూఫ్డ్ నివాస బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నందు ఎ.సి.సి. షీట్ షెడ్‌తో రూఫ్డ్ ఆర్.సి.సి. నివాస భవనం.

తేది : 25-06-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — బ్యాంక్ ఆఫ్ బరోడా

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 30-15-169, 1వ అంతస్తు, కెవిఎస్ టవర్, సరస్వతి పార్క్ దగ్గర, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020. E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / చాంధనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 15-07-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 14-07-2025, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **శ్రీ దుగ్గింపూడి శ్రీకాంత్ రెడ్డి (A/C No.423800NC00001757)** డి.నెం. 11-7, చల్లావారి పాలెం, అంకిరెడ్డిపాలెం, అంకిరెడ్డిపాలెం రూరల్, గుంటూరు - 522005 & ఫ్లాట్ నెం.303, డి.నెం.799, అశ్విని ప్లాజా, అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005. బ్రాంచ్ ఆఫీస్ : ARMB, విశాఖపట్నం, డిమాండ్ నోటీసు తేది.22-10-2021, ఈ అమ్మకం ప్రకటన జారీ చేసిన ప్రకారం **తేది: 31-03-2025** నాటికి బకాయి **రూ.34,62,518.24** పై. (అక్షరాల ముప్పై నాలుగు లక్షల అరవై రెండు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.01-04-2025** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **భౌతిక స్వాధీనతా తేది : 17-03-2022**

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ దుగ్గింపూడి శ్రీకాంత్ రెడ్డి గారి పేరున గల ఆస్తి (దస్తావేజు నెం.7181/2017, తేది.30-11-2017) : షెడ్యూలు - ఎ:- గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం.799లోని ఎ.6.34 సెంట్ల విస్తీర్ణం గల భూమి, దీనిలో 866.24 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన "అశ్విని ప్లాజా" అను పేరు గల అపార్ట్‌మెంట్ యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** 80 అ॥ల రోడ్డు, **దక్షిణం :** ఈమని ధనలక్ష్మి గారికి చెందిన ఆస్తి, **పడమర :** ముప్పా నాగ మల్లేశ్వరి గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** తవ్వా నాగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి. **పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 866.24 చ॥గ॥లు స్థలం, దీనిలో 43 చ॥గ॥లు లేదా 35.95 చ॥మీ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలం షెడ్యూలు బి గా కలదు.** **షెడ్యూలు - బి :-** పైన తెలిపిన షెడ్యూలు -ఎ ఆస్తి 866.24 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 43 చ॥గ॥లు లేదా 35.95 చ॥మీ॥ల అవిభాజ్యపు లేదా అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో "అశ్విని ప్లాజా" లో 1030 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా, సౌకర్యాలు మరియు ఉమ్మడి దారి మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.303తో ఉన్న యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై తదుపరి రోడ్డు, **పడమర :** ఉమ్మడి మెట్లు మరియు ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.304కు మధ్య గల ఓపెన్ టు స్కై.	రూ. 19.60 లక్షలు	రూ. 1.96 లక్షలు

నియమ నిబంధనలు:

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.15.07.2025న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://ebkray.in & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 27-06-2025, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్